

కాలనీ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే మాధవరం

హైదర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లో మంచినీరు, డ్రైనేజీ సమస్యతో పాటు ఎవరికి ఎలాంటి ఇబ్బందులు వచ్చినా అండగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అల్లాపూర్‌లో సమస్యలపై కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ మంచినీటి సమస్యలు ఉన్నాయని, హైడ్రాతో రాజీవ్‌గాంధీనగర్, సఫ్దార్‌నగర్ ప్రజలు భయపడుతున్నారని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లాపూర్ డివిజన్‌లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే పరిష్కారం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎన్నో సంవత్సరాలుగా నివాసాలు ఉంటున్న ఇళ్లపై చేసే అపోహలను లెక్క చేయవద్దని అన్నారు. నివాసాలు ఉంటున్న నిరుపేదల జోలికి వస్తే తాను అండగా నిలబతానని అందరూ ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ సెల్ అధ్యక్షుడు గౌసుద్దీన్, ఐలయ్య, వీరారెడ్డి, బాబా, పలు కాలనీల సభ్యులు పాల్గొన్నారు.

పీజేఆర్‌నగర్‌లో డ్రైనేజీ సమస్య

హైదర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యను డివిజన్ అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డితో కలిసి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్య కాలనీ వాసులకు శాపంగా మారింది. తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 98 శాతం అభివృద్ధిచేశానని చెబుతున్న కార్పొరేటర్‌కు డ్రైనేజీ సమస్య కనిపించడం లేదాఅని విమర్శించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు తిరునగరి శ్రీనివాస్, నర్సింహచారి, రమేష్, రఘు, శ్రీనివాస్‌రెడ్డి, విష్ణు, అనిత, జ్యోతి, సురేష్, సుధాకర్, ప్రకాష్, సాయి, గణేష్, అంజన్న తదితరులు పాల్గొన్నారు.



పీజేఆర్‌నగర్ వాసులతో మాట్లాడుతున్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్



రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ఏబీవీపీ రాస్తారోకో

హైదర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూసీ డెవలప్‌మెంట్ కోసం డబ్బులు ఖర్చు చేస్తుందే కానీ విద్యార్థుల భవిష్యత్‌కు ఉపయోగపడే పనులు మాత్రం చేయడం లేదంటూ ఏబీవీపీ నేతలు ఆయూష్, భరత్‌రెడ్డి ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలషిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా శుక్రవారం కూకట్‌పల్లి బస్టాండ్ వద్ద జాతీయ రహదారి పైన రాస్తారోకో నిర్వహించారు. నాలుగు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలషిప్‌లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ ఉద్యోగాల కోసం జరుగుతున్న నియామకాల్లో కూడా సర్టిఫికెట్లు లేక హాజరు కావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి రాబోయే 15 రోజుల్లో సమస్యలు పరిష్కరించాలని లేదంటే ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.



ప్రారంభోత్సవంలో వెంకటేశ్వర గ్రూప్ హోటల్స్ భాగస్వామి ఆర్‌వీ రాజ్‌గోపాల్

స్పోర్ట్స్ అండ్ రిక్రియేషనల్ అరేనా-ది లీగ్ ప్రారంభం

రాయదుర్గం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో 6.5 ఎకరాల్లో వేంకటేశ్వర హోటల్స్ గ్రూప్ నూతనంగా ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ అండ్ రిక్రియేషనల్ అరేనా-ది లీగ్‌ను శుక్రవారం వెంకటేశ్వర గ్రూప్ హోటల్స్ భాగస్వామి ఆర్‌వి రాజ్‌గోపాల్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహ్లాదకరమైన రిక్రియేషనల్ జోన్‌గా ఇక్కడ సాహసోపేతమైన గేములు, రుచికరమైన వంటకాలు, సంతృప్తి కరమైన పానీయాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కార్పొరేట్ ఉద్యోగులు, కుటుంబాలు, అతిథులకు సరైన రీతి లో ఒత్తిడిని తగ్గించేలా రూపొందించబడిన ది లీగ్‌బాక్స్ ఉత్తేజకరమైన క్రీడా కార్యకలాపాల శ్రేణిని అందిస్తుందని తెలిపారు.

హిందూ శ్మశానవాటికను అభివృద్ధి చేయాలి

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి హస్మత్‌పేటలోని హిందూ శ్మశానవాటికను అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఉదయం జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి హస్మత్‌పేట హిందూ శ్మశానవాటికను సందర్శించి సమస్యలను అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అభివృద్ధి పనుల కోసం నిధులను కేటాయిస్తే వాటిని మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిధుల విడుదలపై దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి సర్కిల్ ఈఈ గోవర్ధన్‌గౌడ్, ఏఈ ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌గౌడ్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



హస్మత్‌పేట శ్మశానవాటికలో అధికారులతో పర్యటిస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

గచ్చిబౌలి డిపో నుంచి విద్యుత్ బస్సులు

- నగరంలో పలు ప్రాంతాలకు 69 సర్వీసులు

గచ్చిబౌలి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రోడ్డు రవాణా సంస్థలో విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడం శుభపరిణామమని గచ్చిబౌలి డిపో మేనేజర్ మురళీధర్‌రెడ్డి అన్నారు. గచ్చిబౌలి బస్ డిపోలో మొత్తం 69 విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టారు. మూడు దఫాలుగా ఈ బస్సులు నడపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వందశాతం కాలుష్యరహిత బస్సులు నడపడం సంస్థకు, మానవాళికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. 20 రోజులుగా బస్సులను డిపోను నుంచి నడపడం జరుగుతుందని, నగరంలోని వివిధ ప్రాంతాలకు విద్యుత్ బస్సుల సర్వీసులు ఉంటాయని తెలిపారు. 69 విద్యుత్ బస్సులు ప్రతి రోజు 19350 కిలో మీటర్లు నడుపుతున్నామన్నారు. ఈ బస్సుల వల్ల ఎంతో ప్రయోజనం ఉందని, ఏ మాత్రం వాయు, ధ్వని కాలుష్యం ఉండదని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవిష్యత్‌లో ప్రధాన నగరాల్లో ఈ విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడం జరుగుతుందని, తద్వారా సంస్థకు మంచి లాభాలతో పాటు వాతావరణ కాలుష్యం కూడా ఉండదన్నారు. గచ్చిబౌలి డిపోలో ఈ బస్సుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేశామని, ఒక్కసారి చార్జింగ్ చేస్తే 180 కిలో మీటర్లు బస్సు తిరుగుతుందని, 3 గంటల్లో ఫుల్ చార్జింగ్ అవుతుందని, ఒక యూనిట్ విద్యుత్‌తో కిలోమీటర్ వెళ్లవచ్చని మురళీధర్‌రెడ్డి వివరించారు. అయితే ప్రజలు అవగాహన లేక వందశాతం బస్సులు ఉపయోగించుకోవడం లేదన్నారు. ప్రస్తుతం 40 నుంచి 60 శాతం ఆక్యుపెన్సీతో బస్సులు నడుపుతున్నామని, రాబోయే రోజుల్లో వందశాతం ఆక్యుపెన్సీ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



గచ్చిబౌలి ఆర్టీసీ బస్సు డిపోలో విద్యుత్ బస్సులు

● అన్ని రకాల పాస్‌లకు అనుమతి.

విద్యుత్ బస్సుల్లో ఎక్కువ చార్జీ తీసుకుంటారనే అపోహ ఉందని, అది కేవలం అపోహ మాత్రమేనన్నారు. డీజిల్ బస్సుల్లో టిక్కెట్ ధర ఎంత ఉంటుందో ఈ బస్సుల్లో కూడా అంతే ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉచిత బస్సు సర్వీస్‌ను మహిళలు ఉపయోగించుకోవచ్చన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ బస్సులు నడిపేందుకు అన్నిరకాల అనుమతులు ఇవ్వడం జరిగిందని, దీంతో సంస్థకు మంచి ఆదాయం వస్తుందన్నారు.

● డిపోలో చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు

విద్యుత్ బస్సులు చార్జింగ్ కోసం విశాలమైన మైదానంలో చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని మేనేజర్ తెలిపారు. ఒకేసారి 30బస్సులకు చార్జింగ్ చేసుకునే సదుపాయం ఉందని తెలిపారు. ఒకబస్సు మొత్తం 3 గంటల్లో పూర్తిస్థాయిలో చార్జింగ్ జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో చార్జింగ్ స్టేషన్‌ను కూడా విస్తరిస్తామని తెలిపారు. ప్రజలు విద్యుత్ బస్సుల్లో ప్రయాణించి గమ్యస్థానాలకు చేరవచ్చన్నారు.

ముఖ్యంగా మహాలక్ష్మీ పథకం మహిళలకు ఈ బస్సుల్లో కూడా ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యుత్ బస్సులను జంటనగరాల్లో మాత్రమే నడపడం జరుగుతుందని, భవిష్యత్‌లో దూర ప్రాంతాలకు విస్తరిస్తామని మేనేజర్ తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సాయి ఐశ్వర్యయ్య విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. సాయిఐశ్వరయ్యకాలనీలో 12.30 నుంచి 1.30 గంటల వరకు ఖాజాగూడలో 2 నుంచి 3.30 గంటల వరకు టీఎన్‌జీవోకాలనీలో 3.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు టీఎన్‌జీఓకాలనీలో విద్యుత్ ఉండదన్నారు.

● శ్రీరామ్ స్కూల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి 11.30 గంటల వరకు నానక్‌రాంగూడలో 11.30 నుంచి 12.00 గంటల వరకు, ప్రశాంత్‌హిల్స్ 12 నుంచి 12.30 వరకు ఏపీహెచ్‌బీ కాలనీ, 1 నుంచి 1.30 వరకు టీఎన్‌జీవోకాలనీ, 1.30 నుంచి 2 గంటల వరకు ఏపీహెచ్‌బీ కాలనీ, 10.30 నుంచి 2 గంటల వరు గోల్ఫ్‌వ్యూ, నానక్‌రాంగూడలో విద్యుత్ ఉండదని పేర్కొన్నారు.

నేటి నుంచి వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్ డివిజన్ స్వాన్ లేక్ అపార్ట్‌మెంట్స్ సముదాయంలో శనివారం నుంచి శ్రీ వరసిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల నిర్మించుకున్న ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకున్నామని నిర్వాహకులు తెలిపారు.



ఎంబీబీఎస్‌లో ప్రవేశం పొందిన విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

ఒకే కుటుంబంలో ముగ్గురికి ఎంబీబీఎస్‌లో సీటు

- అభినందించిన ఎమ్మెల్యే గాంధీ

హైదర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఫేజ్-2 ప్రెసిడెంట్ కృష్ణరావు కుమారుడి పిల్లలు మనవడు జయశ్రీ గోపాల్ క్రిష్ అపోలో ఆస్పత్రి, మనవరాలు కృష్ణశ్రీ కామినేని ఆస్పత్రి, మనవరాలు సౌమ్య మహబూబ్‌నగర్ ఆస్పత్రిలో వైద్య విద్యను అభ్యసించడానికి ప్రవేశం పొందారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శుక్రవారం శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ముగ్గురు ఎంబీబీఎస్‌లో ప్రవేశం పొందడం చాలా అభినందనీయమన్నారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఆల్విన్‌కాలనీ ఫేస్-2 ప్రెసిడెంట్ కృష్ణారావు, కట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

●కూకట్‌పల్లి డివిజన్ పాపరాయుడునగర్ కాలనీకి చెందిన సమ్మరావు వైద్యచికిత్స నిమిత్తం ఆస్పత్రి బిల్లులకోసం సీఎం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తుచేసుకున్నాడు. అతనికి మంజూరైన రూ.24 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పంపిణీ చేశారు.

క్రాకర్స్ దుకాణాల లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకోండి

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): దీపావళి సందర్భంగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో టపాసుల దుకాణాలు ఏర్పాటు చేయాలనుకునేవారు టెంపరరీ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. టెంపరరీ లైసెన్స్ అప్లికేషన్‌తోపాటు అగ్నిమాపక శాఖ ఎన్‌ఓసీ, జీహెచ్‌ఎంసీ విభాగం నుంచి అనుమతి పత్రం, దుకాణం పెట్టే స్థల యజమానితో ఒప్పందపత్రం, గత ఏడాది తీసుకున్న లైసెన్స్, సైట్ ప్లాన్‌తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సంబంధిత పత్రాలు జతపరచని దరఖాస్తులను తిరస్కరిస్తామని, ఈనెల 24 లోగా టెంపరరీ లైసెన్స్ దరఖాస్తులు చేసుకోవాలని సీపీ సూచించారు.



జోయాలూకాస్ సంస్థ ప్రతినిధులతో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

ప్రభుత్వ పాఠశాలకు రూ.2.52 లక్షలతో సామగ్రి

గచ్చిబౌలి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు జోయాలూకాస్ సంస్థ రూ.2.52 లక్షల నిధులతో కంప్యూటర్లు, ఫర్నిచర్ తదితర సామగ్రిని అందజేశారు. కార్యక్రమానికి సంస్థ ప్రతినిధులతో పాటు కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ చందానగర్ బ్రాంచ్ మేనేజర్ రతీష్, అకౌంట్ మేనేజర్ ప్రశాంత్‌ను కార్పొరేటర్ సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ

బాలానగర్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ ఇందిరానగర్ బస్తీలో నల్లపోచమ్మ ఆలయం పునర్నిర్మాణం చేయడం శుభసూచకమని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. శుక్రవారం బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుగౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆలయ పునర్నిర్మాణం పనులకు ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. తనచేతుల మీదుగా నల్లపోచమ్మతల్లి ఆలయ పునర్నిర్మాణం పనులను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఎలాంటి అడ్డంకులు లేకుండా ఆలయ నిర్మాణం పూర్తి కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య ప్రకాష్ ముదిరాజ్, శివచౌదరి, రమణ, కనకయ్య, జ్యోతి, ఇందిరానగర్ బస్తీవాసులు పాల్గొన్నారు.



ఆలయ పునర్నిర్మాణం పనులకు భూమిపూజ చేస్తున్న రమేష్



అధికారులతో మాట్లాడుతున్న జడ్సీ ఉపేందర్‌రెడ్డి

అక్రమ నిర్మాణాలను నియంత్రించాలి

గచ్చిబౌలి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): అక్రమ నిర్మాణాలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి నియంత్రించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తన చాంబర్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని, కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమ నిర్మాణాలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి నేలమట్టం చేయాలని ఆదేశించారు. వీటిపై చర్యల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. టీఎస్ బీపాస్ ద్వారా అనుమతులు జారీని ప్రభుత్వం సులువు చేసినందుకు నిర్మాణదారులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని, అందుకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నోటీసులు ఇచ్చి నేలమట్టం చేయాలని తెలిపారు. నిర్మాణాలకు సంబంధించి కోర్టు కేసులు ఉంటే కౌంటర్లు సకాలంలో ఫైల్ చేయాలని, కోర్టు కేసుల్లో ఉన్న స్థలాల్లో ఎట్టి పరిస్థితుల్లో నిర్మాణాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీపీ శ్యామ్‌కుమార్, డీసీలు, ఏసీపీలు, టీపీఎస్‌లు, న్యాక్ ఇంజనీర్లు, ఎస్టీఎఫ్ అధికారులు, చైన్‌మెన్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సబ్రినా జెడ్లికా

వర్సిటీలు, కాలేజీల్లో 'నెక్స్ట్ ఇన్ టెక్'

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : బయోటెక్నాలజీ, కెమికల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ తదితర విభాగాలలో విద్యార్థుల నైపుణ్యాలను పరీక్షిస్తూ నెక్స్ట్ ఇన్ టెక్ అంటూ ఓ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది యుఎస్‌కు చెందిన లేహై యూనివర్శిటీ. ప్రపంచంలోనే మొట్టమొదటి ఏఐ ఆధారిత ఎడ్ టెక్ ప్లాట్‌ఫామ్ గ్రాడ్‌రైట్‌తో కలిసి నగరంలోని పలు యూనివర్శిటీలు, కాలేజీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శుక్రవారం బీవీ రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నెక్స్ట్ ఇన్ టెక్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లేహై యూనివర్శిటీలో డిప్యూటీ ప్రొవోస్ట్ ఫర్ గ్రాడ్యుయేట్ ఎడ్యుకేషన్ సబ్రినా జెడ్లికా మాట్లాడుతూ ఆవిష్కరణల పరంగా ఉన్న హద్దులను అధిగమిస్తూ పెద్ద సంఖ్యలో విద్యార్థులు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. భారతదేశంలోని ప్రతిభావంతులను భావితరపు గ్లోబల్ లీడర్స్‌ను తీర్చిదిద్దగలరని తాము భావిస్తున్నామంటూ ఈ తరహా కార్యక్రమాలు భారతదేశంలోని అసాధారణ ప్రతిభను వెలికి తీయనున్నాయన్నారు. నగరంలోని 20కు పైగా ప్రైవేట్ కళాశాలలు, యూనివర్శిటీలు తమ నెక్స్ట్ ఇన్ టెక్ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నాయన్నారు.

నెక్స్ట్ ఇన్ టెక్‌లో భాగంగా పలు హ్యాకథాన్‌లు నిర్వహించనున్నామని, విజేతలకు 2 లక్షల వరకూ బహుమతి అందించనున్నామని గ్రాడ్‌రైట్ కో-ఫౌండర్ అమన్ సింగ్ తెలిపారు. కార్యక్రమంలో బీవీఆర్‌ఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎస్ సునీత తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

హైదర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ కేటీఆర్ కాలనీలో నివాసం ఉండే సలీం కూతురు ముస్కాన్‌బేగం వివాహానికి జిల్లా గణేష్‌నేత రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఇదేకాలనీకి చెందిన సలీం క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఎమ్మెల్యే గాంధీ ఆదేశాలతో గణేష్‌నేత వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కాలనీ అధ్యక్షుడు గౌస్, వెంకటకృష్ణ, మహేష్, కార్తీక్, అరుణ్ తదితరులు వెంట ఉన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న జిల్లా గణేష్‌నేత

సహ భాగస్వామికి తెలియకుండా ఫ్లాట్స్ విక్రయం

- బాధితుడు అడిగితే బెదిరింపులు
- ఘటన ఆలస్యంగా వెలుగులోకి

మియాపూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): యజమానికి తెలియకుండా భవనం విక్రయించి బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మల్కాజిగిరి ఉప్పర్‌గూడకు చెందిన దండు లచ్చిరాజు మియాపూర్ మాతృశ్రీనగర్ కాలనీలో సర్వే నంబర్ 44/1లో ప్లాట్ నంబర్ 90లోని 389 చదరపు అడుగుల గజాల స్థలాన్ని 1980లో కొనుగోలు చేశాడు. ఇతని ప్లాట్ పక్కన గల 89వ నంబర్ ప్లాట్ జె. ప్రభావతిది. ఇద్దరూ కలిసి రెండు ప్లాట్లలో భవనం నిర్మించాలని నిర్ణయించారు. బహుళ అంతస్థుల భవనం నిర్మించేందుకు 2015లో జీహెచ్‌ఎంసీ నుంచి అనుమతి తీసుకొని జేవీఆర్ నిర్మాణ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. కొంతకాలానికి భవన నిర్మాణం పూర్తయింది. ప్రభావతి.. లచ్చిరాజుకు తెలియకుండా కొన్ని ఫ్లాట్‌లను పాస్కో హాస్పిటాలిటీకి 2017లో రిజిస్ట్రేషన్ చేయించారని లచ్చిరాజు పేర్కొన్నాడు. తన అనుమతి లేకుండా ఫిడ్డీ హాస్టళ్లకు అద్దెకు ఇచ్చారన్నారు. వారిని అడిగితే బెదిరిస్తున్నారని వాపోయారు. దీనిపై 2019, 2020, 2021లో పలుమార్లు మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని దండు లచ్చిరాజు వాపోయాడు. లచ్చిరాజు బంధువు చిట్టిబాబు జీపీఏ చేసుకున్నారు. దీంతో చిట్టిబాబుపై ఈ నెల 5వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

భవనాన్ని ఆక్రమించిన పాస్కో హాస్పిటాలిటీ సర్వీస్ భాగస్వాములు బోయినపల్లి వెంకటేశ్వరరావు, తన్నీరు గౌతమ్, వెంకటేశ్వరరావు, గారపాటి నాగరవి, గోని రాజ్‌కుమార్, జంపన్న ప్రభావతి, ఫిడ్డీ లిమిటెడ్ బ్రాంచ్ నిర్వాహకులు, టి.పద్మజారావుపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు లచ్చిరాజు పేర్కొన్నాడు.



ప్రజలకు అండగా ఉంటా

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

అల్లాపూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలొచ్చినా అండగా ఉండి వాటిని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహబేగం ఆధ్వర్యంలో పలు బస్తీల ప్రజలు, ప్రతినిధులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. హైడ్రా పేరుతో తమకు నిద్ర పోలేని పరిస్థితి నెలకొందని రాజీవ్ గాంధీనగర్, సఫ్దర్‌నగర్ బస్తీవాసులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే డివిజన్‌లో పలు కాలనీల్లో డ్రైనేజీ సమస్యలు, ఇతర మౌలిక సదుపాయాల కొరత ఉంటే తనకు తెలపాలని వివరించారు. ఈ భేటీలో బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ నేత ఎండి.గౌసుద్దీన్, ఐలయ్య, వీరారెడ్డి, వివేకానందనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొల్లు శ్రీనివాసరావు, బాబా, నాగుల సత్యం, పిల్లి తిరుపతి, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ శ్మశానవాటికను అభివృద్ధి చేయాలి



హస్మత్‌పేట శ్మశానవాటికలో అధికారులతో పర్యటిస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి హస్మత్‌పేటలోని హిందూ శ్మశానవాటికను అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఉదయం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి హస్మత్‌పేట హిందూ శ్మశానవాటికను సందర్శించి సమస్యలను అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అభివృద్ధి పనుల కోసం నిధులను కేటాయిస్తే వాటిని మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిధుల విడుదలపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి సర్కిల్ ఈఈ గోవర్ధన్‌గౌడ్, ఏఈ ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌గౌడ్ డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆల్విన్‌కాలనీలో జడ్సీ పర్యటన



యాంటీలార్వా ఆపరేషన్ తీరును పరిశీలిస్తున్న జడ్సీ అపూర్వ్‌చౌహాన్

హైదర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీలో జరుగుతున్న యాంటీ లార్వా ఆపరేషన్ పని తీరును శుక్రవారం జడ్సీ అపూర్వ్ చౌహాన్ శుక్రవారం తనిఖీ చేశారు. వర్షాకాలంలో దోమలు వృద్ధి చెందకుండా తీసుకుంటున్న జాగ్రత్తల గురించి డీసీ కృష్ణయ్య, ఎస్‌డబ్ల్యూఎం శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. ప్రతీ శుక్రవారం డ్రై డే.. ఫ్రైడే నిర్వహించాలని, దోమలు వృద్ధి చెందకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. దోమలతో వల్ల వచ్చే వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. కాలనీల్లో నీటి నిల్వలు లేకుండా జీహెచ్ఎంసీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ



ఆలయ పునర్నిర్మాణం పనులకు భూమిపూజ చేస్తున్న రమేష్

బాలానగర్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ ఇందిరానగర్ బస్తీలో నల్ల పోచమ్మ ఆలయం పునర్నిర్మాణం చేయడం శుభసూచకమని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. శుక్రవారం బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుగౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆలయ పునర్నిర్మాణం పనులకు ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. తనచేతుల మీదుగా నల్లపోచమ్మతల్లి ఆలయ పునర్నిర్మాణం పనులను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఎలాంటి అడ్డంకులు లేకుండా ఆలయ నిర్మాణం పూర్తి కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య, ప్రకాష్, ముదిరాజ్, శివచౌదరి, రమణ, కనకయ్య, జ్యోతి, ఇందిరానగర్ బస్తీవాసులు పాల్గొన్నారు.

నేటి నుంచి వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



వరసిద్ధి వినాయక ఆలయం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్ డివిజన్ స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్స్ సముదాయంలో శనివారం నుంచి శ్రీ వరసిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల నిర్మించుకున్న ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈనెల 19వ తేదీ నుంచి మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు ఉంటాయన్నారు. ప్రతి కార్యక్రమానికి తొలిపూజ అందుకునే వినాయక విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

మహిళా జాబ్ మేళాకు స్పందన



కంపెనీ ప్రతినిధులతో జాబ్ మేళాకు వచ్చిన మహిళలు

అల్లాపూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారీస్, నిర్మాణ్ ఎన్జీఓ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్ గాయత్రినగర్‌లో శుక్రవారం నిర్వహించిన మహిళా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ప్రముఖ ఐటీ కంపెనీలతో పాటు ఉత్పాదక రంగం, ఐటీఈఎస్, రిటైల్, ఫార్మా, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, బీపీఓ రంగాల నుంచి హెచ్ఎస్‌బీసీ, అపోలో, హెచ్‌డీఎఫ్‌సీ వంటి అనేక కంపెనీలు రిక్రూట్‌మెంట్ చేశాయని నిర్వాహకులు తెలిపారు. 200 మంది మేళాకు హాజరుకాగా 20 మందికి స్పాట్‌లో ఆఫర్ లెటర్లు లభించాయని తెలిపారు. ఆఫర్ లెటర్ అందుకోవటం సంతోషంగా ఉందని ఉద్యోగం సాధించిన అభ్యర్థిని తెలిపారు.



రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా ఏబీవీపీ రాస్తారోకో

హైదర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూసీ డెవలప్‌మెంట్ కోసం డబ్బులు ఖర్చు చేస్తుందే కానీ విద్యార్థుల భవిష్యత్‌కు ఉపయోగపడే పనులు మాత్రం చేయడం లేదంటూ ఏబీవీపీ నేతలు ఆయూష్, భరత్‌రెడ్డి ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా శుక్రవారం కూకట్‌పల్లి బస్టాండ్ వద్ద జాతీయ రహదారి పైన రాస్తారోకో నిర్వహించారు. నాలుగు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ ఉద్యోగాల కోసం జరుగుతున్న నియామకాల్లో కూడా సర్టిఫికెట్లు లేక హాజరు కావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి రాబోయే 15 రోజుల్లో సమస్యలు పరిష్కరించాలని లేదంటే ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

అద్దె భవనంలో ఆర్టీఏ కార్యాలయం

- మౌలిక సదుపాయాలు కరువు
- ఉద్యోగుల అవస్థలు.. పార్కింగ్‌కు సమస్యలు
- కూకట్‌పల్లిలో ఐదెకరాల స్థలం కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



అద్దె భవనంలో కొనసాగుతున్న కూకట్‌పల్లి ఆర్టీఏ ఆఫీస్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): అద్దె భవనంలో అరకొర సదుపాయాల మధ్య విధులు నిర్వహిస్తూ ఇబ్బందులు పడుతున్నారు కూకట్‌పల్లి ఆర్టీఏ కార్యాలయ ఉద్యోగులు. 2007-08లో ఏర్పడిన ఈ కార్యాలయానికి ఇప్పటికీ సొంత భవనం లేదు. 2017లో అగ్నిప్రమాదం జరిగిన సమయంలో సొంత భవనం కోసం హడావిడి చేసిన అధికారులు ఆ తర్వాత ఆ విషయం గురించి పట్టించుకునే వారే కరువయ్యారు.

● సొంత భవనం కోసం

కూకట్‌పల్లి ఆర్టీఏ ఉప రవాణాశాఖ కార్యాలయం ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ సొంత భవనం లేదు. అప్పట్లో జనాభాకు అనుగుణంగా తాత్కాలికంగా కేపీహెచ్‌బీ నాలుగో ఫేజ్ ఎల్ఐజీ ఫ్లాట్ (300 ఎస్ఎఫ్‌టీ)లో ప్రారంభించారు. రోజురోజుకూ పెరుగుతున్న వినియోగదారులను దృష్టిలో పెట్టుకొని ఆయా సమయాల్లో పనిచేసిన మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు దాతల సహకారంతో ఓ చిన్న గది, రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకొని విధులు నిర్వహించారు. కానీ ఒకరు లోపలికి వెళ్లాలంటే మరొకరు బయటకు రావాల్సినంత ఇరుకైన గది. అంతటి ఇరుకైన గదుల్లో ఉద్యోగులు తప్పనిసరి పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఇదే క్రమంలో 2017లో ఫైళ్లు స్టోర్ చేసి ఉన్న గదిలో అగ్ని ప్రమాదం జరిగింది. అప్పట్లో ఎంవీఐగా ఉన్న ముత్యాల సుశీల్‌రెడ్డి, మేడ్చల్ డీటీవో పుప్పాల శ్రీనివాస్ ఈ కార్యాలయాన్ని తాత్కాలికంగా మరోచోటుకు మార్చాలని చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. కార్యాలయం కోసం అద్దె చెల్లించే పరిస్థితి లేకపోవడం, తక్కువ బడ్జెట్‌లో భవనం లభించక పోవడంతో పాత భవనానికే మరమ్మతులు చేయించి, పెయింట్స్ వేసుకొని తిరిగి కార్యకలాపాలు సాగించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కూకట్‌పల్లి ఆర్టీఏ కార్యాలయానికి సొంత భవనం నిర్మించాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ప్రస్తుతం ఉన్న కార్యాలయానికి ఆనుకొని ఐదు ఎకరాలకు పైగా హౌసింగ్ బోర్డు స్థలం ఉంది. ఆ స్థలాన్ని తమకు కేటాయించాలని ఆ విభాగానికి ఆర్టీఏ అధికారులు లేఖ రాశారు. అంతేకాదు కైత్లాపూర్ ప్రాంతంలో స్థలం కేటాయించినా తీసుకుంటామని మరో ప్రతిపాదన ఉంచినట్లు తెలిసింది. దీంతో కూకట్‌పల్లి ప్రాంతంలో ఎక్కడో ఓ చోట ఐదెకరాల స్థలం కేటాయించి భవనం నిర్మిస్తే.. డ్రైవింగ్ టెస్టింగ్ కోసం ట్రాక్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుంది.

కార్యాలయాన్ని తరలించాలి

ప్రస్తుతం ఉన్న ఆర్టీఏ కార్యాలయం రోడ్డు ఇరుకుగా ఉండడంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీఏ కార్యాలయాన్ని అక్కడి నుంచి తరలించాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉన్నా ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. కాస్త మంచి భవనంలోకి మారిస్తే బాగుంటుందని ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే వాహనాలు నిలపడానికి కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ: కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి.

టమాట	రూ.43	ఉల్లిగడ్డ	రూ.45
వంకాయ	రూ.35	మామిడికాయ	రూ.15-20
బెండకాయ	రూ.45	అరటికాయ	రూ.8-9
పచ్చిమిర్చి	రూ.28	చామగడ్డ	రూ.45
బజ్జీ మిర్చి	రూ.75	ముల్లంగి	రూ.4-5
కాకరకాయ	రూ.35	చిలగడదుంప	రూ.35
బీరకాయ	రూ.45	గుమ్మడికాయ	రూ.30
క్యాబేజీ	రూ.25	నిమ్మకాయలు	రూ.50-60
బీన్స్	రూ.125	మునగకాయలు	రూ.8-10
క్యారెట్	రూ.40	బొప్పాయి	రూ.40
గోబిపువ్వు	రూ.23	పుట్టగొడుగులు	రూ.40
దొండకాయ	రూ.28	ఎండుమిర్చి	రూ.220
చిక్కుడుకాయ	రూ.65	అల్లం	రూ.160
గోరుచిక్కుడు	రూ.35	వెల్లుల్లి	రూ.360
బీట్‌రూట్	రూ.28	చింతపండు	రూ.140
క్యాప్సికం	రూ.75	పండుమిర్చి	రూ.80
ఆలుగడ్డ	రూ.37	ఉసిరి	రూ.45
కీర	రూ.23	కరివేపాకు	రూ.60
దోసకాయ	రూ.35	పర్వల్	రూ.45
సొరకాయ	రూ.25	పల్లికాయ	రూ.65
పొట్లకాయ	రూ.23	లోబా	రూ.30
కంద	రూ.55	ఆ కాకరకాయ	రూ.80
ఉల్లిపొరక	రూ.35		

ఈ ధరలు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

వ్యక్తి అదృశ్యం



తాఫిక్ హుస్సేన్

బాలానగర్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు. దీంతో అతడి సోదరుడు బాలానగర్ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. బాలానగర్‌లో నివాసముండే మహ్మద్ తాఫిక్ హుస్సేన్(42) కుటుంబసభ్యులతో కలిసి బాలానగర్‌లో నివాసముంటున్నాడు. రోజువారి పనికి వెళ్లేవాడు. కొద్ది రోజులుగా మానసిక, ఆరోగ్య పరిస్థితి సరిగ్గా లేదు. ఈ క్రమంలో ఈనెల 13న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిన తాఫిక్ హుస్సేన్ తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబసభ్యులు అతడి ఆచూకీ కోసం సమీప బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఎలాంటి సమాచారం లభించలేదు. దీంతో అతడి సోదరుడు మహ్మద్ హైమద్ హుస్సేన్ బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

టపాసుల దుకాణాల లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకోండి

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): దీపావళి సందర్భంగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో టపాసుల దుకాణాలు ఏర్పాటు చేయాలనుకునే వారు టెంపరరీ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెంపరరీ లైసెన్స్ అప్లికేషన్‌తో పాటు అగ్నిమాపక శాఖ ఎన్ఓసీ, జీహెచ్ఎంసీ విభాగం నుంచి అనుమతి పత్రం, దుకాణం పెట్టే స్థల యజమానితో ఒప్పందపత్రం, గతేడాది తీసుకున్న లైసెన్స్, సైట్ ప్లాన్‌తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సంబంధిత పత్రాలు జతపరచని దరఖాస్తులను తిరస్కరిస్తామని, ఈనెల 24 లోగా టెంపరరీ లైసెన్స్ దరఖాస్తులు చేసుకోవాలని సీపీ తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ వసంతనగర్ సెక్షన్ పరిధిలో ఫీడర్లలో మరమ్మతుల నేపథ్యంలో శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోపాల్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, గోకుల్ ప్లాట్స్ వినాయక పార్కు ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఏఈ కోరారు.

నేడు జేఎన్‌టీయూలో రక్తదాన శిబిరం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జేఎన్‌టీయూ గ్రౌండ్‌లో విశ్వమానవతా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8 గంటలకు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతకు ముందు యోగాథాన్, 108 సూర్య నమస్కారాలు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

పీజేఆర్‌నగర్‌లో డ్రైనేజీ సమస్యను పరిశీలన



పీజేఆర్‌నగర్‌వాసులతో మాట్లాడుతున్న కుమార్‌యాదవ్

హైదర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యను డివిజన్ అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డితో కలిసి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ సమస్య కాలనీ వాసులకు శాపంగా మారింది. తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 98 శాతం అభివృద్ధి చేశామని చెబుతున్న కార్పొరేటర్‌కు డ్రైనేజీ సమస్య కనిపించడం లేదాఅని విమర్శించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు తిరునగరి శ్రీనివాస్, నర్సింహచారి, రమేష్, రఘు, శ్రీనివాస్‌రెడ్డి, విష్ణు, అనిత, జ్యోతి, సురేష్, సుధాకర్, ప్రకాష్, సాయి, గణేష్, అంజన్న పాల్గొన్నారు.

నో పార్కింగ్ వద్ద వాహనాలను నిలపొద్దు

షాపూర్‌నగర్: సూరారం మల్లారెడ్డి ఆస్పత్రి ఎదుట నో పార్కింగ్ బోర్డును తొలగించి, రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఆస్పత్రి ఎదుట ప్రధాన రహదారి పక్కన జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు, నో పార్కింగ్ అనే బోర్డును ఏర్పాటు చేయగా, కొందు ఆ బోర్డును తొలగించి, ఆప్పత్రి ప్రహరీ పక్కన వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. ఈ రోడ్డు వెంట నిత్యం ప్రయాణం సాగించే వాహనదారులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ట్రాఫిక్ పోలీసులు స్పందించి నో పార్కింగ్ జోన్‌లో వాహనాలు నిలుపకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఒకే కుటుంబంలో ముగ్గురికి ఎంబీబీఎస్‌లో సీటు

అభినందించిన ఎమ్మెల్యే గాంధీ



ఎంబీబీఎస్‌లో ప్రవేశం పొందిన విద్యార్థినులను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఫేజ్-2 ప్రెసిడెంట్ కృష్ణరావు కుమారుడి పిల్లలు మనవడు జయశ్రీ గోపాల్ క్రిష్ అపోలో ఆస్పత్రి, మనవరాలు కృష్ణశ్రీ కామినేని ఆస్పత్రి, మనవరాలు సౌమ్య మహబూబ్‌నగర్ ఆస్పత్రిలో వైద్య విద్యను అభ్యసించడానికి ప్రవేశం పొందారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శుక్రవారం శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ముగ్గురు ఎంబీబీఎస్‌లో ప్రవేశం పొందడం చాలా అభినందనీయమన్నారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఆల్విన్‌కాలనీ ఫేస్-2 ప్రెసిడెంట్ కృష్ణారావు పాల్గొన్నారు.

●కూకట్‌పల్లి డివిజన్ పాపరాయుడునగర్ కాలనీకి చెందిన సమ్మారావు వైద్యచికిత్స నిమిత్తం ఆస్పత్రి బిల్లులకోసం సీఎం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తుచేసుకున్నాడు. అతనికి మంజూరైన రూ.24 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పంపిణీ చేశారు.

అక్రమ నిర్మాణాలను మొదట్లోనే నియంత్రించాలి



అధికారులతో మాట్లాడుతున్న జడ్సీ ఉపేందర్‌రెడ్డి

గచ్చిబౌలి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): అక్రమ నిర్మాణాలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి నియంత్రించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తన చాంబర్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని, కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమ నిర్మాణాలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి నేలమట్టం చేయాలని ఆదేశించారు. వీటిపై చర్యల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. టీఎస్ బీపాస్ ద్వారా అనుమతులు జారీని ప్రభుత్వం సులువు చేసినందుకు నిర్మాణదారులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని, అందుకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నోటీసులు ఇచ్చి నేలమట్టం చేయాలని తెలిపారు. నిర్మాణాలకు సంబంధించి కోర్టు కేసులు ఉంటే కౌంటర్‌లు సకాలంలో ఫైల్ చేయాలని, కోర్టు కేసుల్లో ఉన్న స్థలాల్లో ఎట్టి పరిస్థితుల్లో నిర్మాణాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీపీ శ్యామ్‌కుమార్, డీసీలు, ఏసీపీలు, టీపీఎస్‌లు, న్యాక్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

వర్సిటీలు, కాలేజీల్లో 'నెక్ట్స్ ఇన్ టెక్'



మాట్లాడుతున్న సబ్రినా జెడ్లికా

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : బయోటెక్నాలజీ, కెమికల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ తదితర విభాగాలలో విద్యార్థుల నైపుణ్యాలను పరీక్షిస్తూ నెక్స్ ఇన్ టెక్ అంటూ ఓ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది యుఎస్‌కు చెందిన లేహై యూనివర్శిటీ. ప్రపంచంలోనే మొట్టమొదటి ఏఐ ఆధారిత ఎడ్ టెక్ ప్లాట్‌ఫామ్ గ్రాడ్‌రైట్‌తో కలిసి నగరంలోని పలు యూనివర్శిటీలు, కాలేజీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శుక్రవారం బీవీ రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నెక్స్ ఇన్ టెక్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లేహై యూనివర్శిటీలో డిప్యూటీ ప్రోవోస్ట్ ఫర్ గ్రాడ్యుయేట్ ఎడ్యుకేషన్ సబ్రినా జెడ్లికా మాట్లాడుతూ ఆవిష్కరణల పరంగా ఉన్న హద్దులను అధిగమిస్తూ పెద్ద సంఖ్యలో విద్యార్థులు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. భారతదేశంలోని ప్రతిభావంతులను భావితరపు గ్లోబల్ లీడర్స్‌ను తీర్చిదిద్దగలరని తాము భావిస్తున్నామంటూ ఈ తరహా కార్యక్రమాలు భారతదేశంలోని అసాధారణ ప్రతిభను వెలికి తీయనున్నాయన్నారు. నెక్స్ ఇన్‌టెక్‌లో భాగంగా పలు హ్యాకథాన్‌లు నిర్వహించనున్నామని, విజేతలకు 2 లక్షల బహుమతి అందించనున్నామని గ్రాడ్‌రైట్ కో-ఫౌండర్ అమన్ సింగ్ తెలిపారు. కార్యక్రమంలో బీవీఆర్ఐటీ ప్రిన్సిపాల్ డా.కేవీఎన్ సునీత పాల్గొన్నారు.



నియామక పత్రం అందుకుంటున్న సుదర్శన్‌రెడ్డి

టీపీసీసీ లేబర్‌సెల్ జిల్లా అధ్యక్షుడిగా సుదర్శన్‌రెడ్డి

దుండిగల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షుడిగా సుదర్శన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు లేబర్ సెల్ చైర్మన్ ప్రకాష్‌గౌడ్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు ఎలాంటి ఆపద కలిగినా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

గచ్చిబౌలి డిపోలో 69 విద్యుత్ బస్సులు



గచ్చిబౌలి ఆర్టీసీ బస్సు డిపోలో విద్యుత్ బస్సులు

గచ్చిబౌలి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రోడ్డు రవాణా సంస్థలో విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడం శుభపరిణామమని గచ్చిబౌలి డిపో మేనేజర్ మురళీధర్‌రెడ్డి అన్నారు. గచ్చిబౌలి బస్ డిపోలో మొత్తం 69 విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టారు. మూడు దఫాలుగా ఈ బస్సులు నడపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వందశాతం కాలుష్యరహిత బస్సులు నడపడం సంస్థకు, మానవాళికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. 20 రోజులుగా బస్సులను డిపోను నుంచి నడపడం జరుగుతుందని, నగరంలోని వివిధ ప్రాంతాలకు విద్యుత్ బస్సుల సర్వీసులు ఉంటాయని తెలిపారు. 69 విద్యుత్ బస్సులు ప్రతి రోజు 19350 కిలో మీటర్లు నడుపుతున్నామన్నారు. ఈ బస్సుల వల్ల ఎంతో ప్రయోజనం ఉందని, ఏ మాత్రం వాయు, ధ్వని కాలుష్యం ఉండదని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవిష్యత్‌లో ప్రధాన నగరాల్లో విద్యుత్ బస్సులను ప్రవేశపెడితే సంస్థకు మంచి లాభాలతో పాటు వాతావరణం కాలుష్యం సైతం ఉండదన్నారు. ఒక్కసారి చార్జింగ్ చేస్తే 180 కిలో మీటర్లు బస్సు తిరుగుతుందని, 3 గంటల్లో ఫుల్ చార్జింగ్ అవుతుందని, ఒక యూనిట్ విద్యుత్‌లో కిలోమీటర్ వెళ్లవచ్చని మురళీధర్‌రెడ్డి వివరించారు. అయితే ప్రజలు అవగాహన లేక వందశాతం బస్సులు ఉపయోగించుకోవడం లేదన్నారు. ప్రస్తుతం 40 నుంచి 60 శాతం ఆక్యుపెన్సీతో బస్సులు నడుపుతున్నామని, రాబోయే రోజుల్లో వందశాతం 100 ఆక్యుపెన్సీ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

● అన్ని రకాల పాస్‌లకు అనుమతి

విద్యుత్ బస్సుల్లో ఎక్కువ చార్జీ తీసుకుంటారనే అపోహ ఉందని, అది కేవలం అపోహ మాత్రమేనన్నారు. డీజిల్ బస్సుల్లో టిక్కెట్ ధర ఎంత ఉంటుందే ఈ బస్సుల్లో కూడా అంతే ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉచిత బస్సు సర్వీస్‌ను మహిళలు ఉపయోగించుకోవచ్చన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ బస్సులు నడిపేందుకు అన్నిరకాల అనుమతులు ఇవ్వడం జరిగిందని, దీంతో సంస్థకు మంచి ఆదాయం వస్తుందన్నారు.

● డిపోలో చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు

విద్యుత్ బస్సులు చార్జింగ్ కోసం విశాలమైన మైదానంలో చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని మేనేజర్ తెలిపారు. ఒకేసారి 30బస్సులకు చార్జింగ్ చేసుకునే సదుపాయం ఉందని తెలిపారు. ఒకబస్సు మొత్తం 3 గంటల్లో పూర్తిస్థాయిలో చార్జింగ్ జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో చార్జింగ్ స్టేషన్‌ను కూడా విస్తరిస్తామని తెలిపారు. ప్రజలు విద్యుత్ బస్సుల్లో ప్రయాణించి గమ్యస్థానాలకు చేరవచ్చన్నారు.

ముఖ్యంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఈ బస్సుల్లో కూడా అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం విద్యుత్ బస్సులను జంటనగరాల్లో మాత్రమే నడపడం జరుగుతుందని, భవిష్యత్‌లో దూరప్రాంతాలకు విస్తరిస్తామని మేనేజర్ తెలిపారు.

ఖాళీ స్థలాల్లో కెమికల్ వ్యర్థాలు వేయొద్దు

గాజులరామారం, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): కెమికల్ కంపెనీల నుంచి వెలువడే వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లను ఖాళీ ప్రదేశంలో వేసి కాల్చడంవల్ల దట్టమైన పొగ వ్యాపించి, వాయుకాలుష్యం అవుతోందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన గాజులరామారం డివిజన్‌లోని శ్రీరామ్‌నగర్, సుభాష్‌చంద్రబోస్ నగర్, హెచ్ఎంటీ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ కలుషితమైన గాలిని పీల్చి రోగాల బారిన పడుతున్నామని కెమికల్ కంపెనీల నుంచి వెలువడే వ్యర్థాలను పోచమ్మ గుడి పక్కనవేసి తగులబెడుతున్నారని స్థానికులు ఆయనకు తెలియజేశారు. శ్రీశైలంగౌడ్ అధికారులతో మాట్లాడి పోచమ్మగుడికి వెళ్లే మార్గాన్ని మూసివేయాలని, వ్యర్థాలను ఖాళీ ప్రదేశంలో వేయకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నవయుగ అసోసియేషన్ సభ్యులు జహంగీర్, హుస్సేన్, రామ్ పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

కుత్బుల్లాపూర్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్‌లో నూతన రోడ్డులు ఏర్పడుతున్నాయని టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ మహ్మద్‌జాకీర్ అన్నారు. కుత్బుల్లాపూర్‌లో రూ. 1 కోటితో నూతనంగా చేపడుతున్న రోడ్డు పనులను ఆయన స్థానికులతో కలిసి ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో బాలయ్య, రమేష్‌యాదవ్, మీసాల రాములు, నాగార్జున రావు, సత్యనారాయణ పాల్గొన్నారు.


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న మహ్మద్‌జాకీర్

కార్మికుల అడ్డాకు స్థలం కేటాయించాలి

జీడిమెట్ల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్టలో భవన నిర్మాణ కార్మికులకు స్థలం కేటాయించాలని రాష్ట్ర కార్మిక శాఖ ఉప కార్యదర్శి గంగాధర్‌కు ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసూబ్ అంజయ్యభవన్‌లో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా యూసూబ్ మాట్లాడుతూ... జగద్గిరిగుట్టలో గతంలో కార్మికుల కోసం ఏర్పాటు చేసిన అడ్డాలో ప్రస్తుతం బస్సులతో నిండి ఉందని, సుమారు 500 మంది కార్మికులు ప్రతీ రోజూ ఈ అడ్డా నుంచి పనులకు వెళ్తుంటారని, వారి కోసం శాశ్వతమైన అడ్డాను ఏర్పాటు చేయాలన్నారు. అడ్డా ఏర్పాటు కోసం జగద్గిరిగుట్టలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, ఆ భూమి కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లక ముందే కార్మికుల కోసం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజ కవర్గ సీపీఐ కార్యదర్శి ఉమామహేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు హరినాథ్, రవి, రాము, సామేల్ పాల్గొన్నారు.


గంగాధర్‌కు వినతి పత్రం అందజేస్తున్న యూసూబ్

సమస్యల పరిష్కారానికి కృషి

దుండిగల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు బస్తీలు, కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ పలువురు బస్తీ నాయకులు, అసోసియేషన్ సభ్యులు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన పలు శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి పనులు చెయాలని కోరారు.


శంభీపూర్ కృష్ణను కలిసిన పలు కాలనీల వాసులు

టీ పీసీసీ లేబర్‌సెల్ జిల్లా అధ్యక్షుడిగా సుదర్శన్‌రెడ్డి

దుండిగల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షుడిగా సుదర్శన్‌రెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు లేబర్ సెల్ చైర్మన్ ప్రకాష్‌గౌడ్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికులకు ఎలాంటి ఆపద కలిగినా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.


నియామక పత్రం అందుకుంటున్న సుదర్శన్‌రెడ్డి

ప్రభుత్వ తీరుపై ఏబీవీపీ రాస్తారోకో

హైదర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూసీ డెవలప్‌మెంట్ కోసం డబ్బులు ఖర్చు చేస్తుందే కానీ విద్యార్థుల భవిష్యత్‌కు ఉపయోగపడే పనులు మాత్రం చేయడం లేదంటూ ఏబీవీపీ నేతలు ఆయూష్, భరత్‌రెడ్డి ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా శుక్రవారం కూకట్‌పల్లి బస్టాండ్ వద్ద జాతీయ రహదారి పైన రాస్తారోకో నిర్వహించారు. నాలుగు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ ఉద్యోగాల కోసం జరుగుతున్న నియామకాల్లో కూడా సర్టిఫికెట్లు లేక హాజరు కావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి రాబోయే 15 రోజుల్లో సమస్యలు పరిష్కరించాలని లేదంటే ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.


రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

ప్రజలకు అండగా ఉంటా

అల్లాపూర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలొచ్చినా అండగా ఉండి వాటిని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం ఆధ్వర్యంలో పలు బస్తీల ప్రజలు, ప్రతినిధులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. హైడ్రా పేరుతో తమకు నిద్ర పోలేని పరిస్థితి నెలకొందని రాజీవ్ గాంధీనగర్, సఫ్దర్‌నగర్ బస్తీవాసులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ నేత ఎండి.గౌసుద్దీన్, ఐలయ్య, వీరారెడ్డి, వివేకానందనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొల్లు శ్రీనివాసరావు, బాబా పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

అధ్వాన రోడ్లు

- ఎక్కడ చూసినా గుంతలే
- కైసర్‌నగర్ ఏర్పడి 15 ఏళ్లు
- పరిష్కారం కాని సమస్యలు

ప్రభుత్వాలు, అధికారులు మారినా పేదలు నివసిస్తున్న బస్తీల్లో సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఎన్నికలు వచ్చినప్పుడే నాయకులు బస్తీల్లో పర్యటించి ఎలాంటి సమస్యలున్నా వెంటనే పరిష్కరిస్తామని హామీలు ఇచ్చి హడావిడి చేసి వెళ్తారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గెలిచాక ఆ హామీలను తుంగలో తొక్కుతున్నారని ఆరోపిస్తున్నారు. నామ్ కే వాస్తేగా కొంత అభివృద్ధి పనులు చేసి చేతులు దులుపుకొంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

గాజులరామారం, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్‌లోని కైసర్‌నగర్‌లో ఏ రోడ్డు చూసినా మోకాలిలోతు గుంతలు, రోడ్లపై పారుతున్న డ్రైనేజీ నీరు దర్శనమిస్తున్నాయి. తమ సమస్యలను పరిష్కరించాలంటూ స్థానికులు అధికారులకు వినతి పత్రాలు అందజేస్తే చెత్త బుట్టలో వేస్తున్నారని, తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్తీ ఏర్పడి సుమారు 15 సంవత్సరాలు కావస్తున్నా, నేటికీ కైసర్‌నగర్‌లో సరైన మౌలిక సదుపాయాలు లేవంటున్నారు.

రోడ్డుపై పారుతున్న డ్రైనేజీ

కైసర్‌నగర్‌లో ఏ ఇంటి ముందు చూసినా డ్రైనేజీ నీరు రోడ్లపై పారుతూ దుర్వాసన వెదజల్లుతుండడంతో రోగాలు బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం రోడ్డు మీద నడవలేని పరిస్థితి నెలకొంది. రోడ్డుపై పారుతున్న మురుగులో వాహనదారులు జారి కిందపడి ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి కైసర్‌నగర్‌లో రోడ్డులు, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



కైసర్‌నగర్‌లో అధ్వానంగా ఉన్న రోడ్డు, ఇంటి ఎదుట రోడ్డుపై పారుతున్న మురుగు

నూతన రోడ్లు నిర్మించండి



కైసర్‌నగర్‌లో ఏ రోడ్డు చూసినా అడుగుకో గుంత ఉంది. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. వర్షం వస్తే రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయి. రోడ్లను బాగుచేయండి.
- టింబర్‌డిపో చందు, స్థానికుడు


హెచ్‌పీఎల్ కాలనీలో తవ్వి వదిలేసిన రోడ్డు

మరమ్మతులు ఎప్పుడో?

షాపూర్‌నగర్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజుల రామారం, సూరారం డివిజన్లలోని పలు కాలనీ, బస్తీల్లో రోడ్డుల్లో డ్రైనేజీ పైప్ లైన్లు వేసి, ప్యాచ్ వర్క్ పనులను వదిలేశారు. పైప్‌లైన్లు వేసి నెలలు గడుస్తున్నా అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో వాహనదారులు, పాదాచారులు ఈ రోడ్లపై రాకపోకలు సాగించడానికి అవస్థలు పడుతున్నారు. కాంట్రాక్టర్లు హడావిడిగా పనులు ముగించుకొని, రోడ్డు ప్యాచ్‌వర్క్ పనులు అలాగే వదిలేశారు. పనులు త్వరగా పూర్తిచేసి రోడ్లను బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.


నెహ్రూనగర్‌లోని రోడ్డు

వాహనదారులకు చలాన్లు

షాపూర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ట్రాఫిక్ కూడళ్లు, ప్రధాన రహదారుల్లో నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న పలువురు వాహనదారులకు శుక్రవారం ట్రాఫిక్ పోలీసులు చలాన్లు విధించారు. రాంగ్ రూట్ డ్రైవింగ్, ట్రిబుల్ రైడింగ్, హెల్మెట్ లేని వారు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనదారుల వాహనాలను ఆపి చలాన్లు విధించారు.


హెల్మెట్ లేకపోవడంతో చలానా రాస్తారని బండిని తోసుకుంటూ వెళ్తున్న వాహనదారుడు


సబ్-స్టేషన్ వద్ద హెల్మెట్ లేని వాహనదారుడిని ఆపుతున్న పోలీసు

నో పార్కింగ్ వద్ద వాహనాలు నిలపొద్దు

షాపూర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సూరారం మల్లారెడ్డి ఆస్పత్రి ఎదుట నో పార్కింగ్ బోర్డును తొలగించి, రోడ్డుపైనే వాహనాలు పార్కింగ్ చేయ డంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఆస్పత్రి ఎదుట ప్రధాన రహదారి పక్కన జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు, నో పార్కింగ్ అనే బోర్డునుఏర్పాటు చేయగా, కొందరు ఆ బోర్డును తొలగించి, ఆస్పత్రి కాపౌండ్‌వాల్ పక్కన వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. ఆస్పత్రికి వచ్చే పేషెంట్ల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటుంది. నిత్యం ప్రయాణం సాగించే వాహనదారులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ట్రాఫిక్ పోలీసులు స్పందించి నో పార్కింగ్ జోన్‌లో వాహనాలు నిలుపకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


మల్లారెడ్డి ఆస్పత్రి ఎదుట రోడ్డు పక్కనే పార్క్ చేసిన వాహనాలు

పోలీసు కస్టడీలో బీఆర్ఎస్ నాయకురాలు

జీడిమెట్ల, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ నాయకురాలు, భూకబ్జాల లేడీడాన్ సుభాష్‌నగర్ పద్మను జీడిమెట్ల పోలీసులు కోర్టు ద్వారా జైలునుంచి ఒకరోజు కస్టడీకి తీసుకున్నారు. గురువారం రాత్రి జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చిన పద్మను జీడిమెట్ల పోలీసులు సుభాష్‌నగర్‌లోని ఓ భూకబ్జాకేసులో విచారించారు. కుత్బుల్లాపూర్ అధికారుల సమక్షంలో స్థలం వద్ద పంచనామా నిర్వహించారు. గతంలో అనేక భూకబ్జాలు, దౌర్జన్యకాండల కేసుల్లో పద్మ నిందితురాలిగా ఉన్నారు. ఈమెతో పాటు మరో ప్రధాన నిందితుడు కరుణాకర్‌ను కూడా కస్టడీకి తీసుకున్నారు. జీడిమెట్ల ఎస్ఐ హరీష్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగింది. తిరిగి వీరిని కోర్టుకు సరెండర్ చేశారు.


పోలీస్ కస్టడీలో ఉన్న టీఆర్ఎస్ నాయకురాలు పద్మను సుభాష్‌నగర్‌లోని స్థలం వద్దకు తరలిస్తున్న పోలీసులు

టపాసుల దుకాణం దరఖాస్తుకు 24 ఆఖరు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): దీపావళి సందర్భంగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసుకునేవారు టెంపరరీ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు. టెంపరరీ లైసెన్స్ అప్లికేషన్‌తో పాటు అగ్నిమాపక శాఖ ఎన్‌ఓసీ, జీహెచ్‌ఎంసీ విభాగం నుంచి అనుమతి పత్రం, దుకాణం పెట్టే స్థల యజమానితో ఒప్పందపత్రం, గత ఏడాది తీసుకున్న లైసెన్స్, సైట్ ప్లాన్‌తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సంబంధిత పత్రా లు జతపరచని దరఖాస్తులను తిరస్కరిస్తామని, ఈనెల 24వ తేదీలోగా టెంపరరీ లైసెన్స్ దరఖాస్తులు చేసుకోవాలని సీపీ సూచించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గాజులరామారం: గాజులరామారం విద్యుత్ సబ్-స్టేషన్ పరిధిలోని ఉషాముళ్లపూడి 11 కేవీ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 11 నుంచి 11.30 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని ఏఈ చైతన్య భార్గవ్ ఒక ప్రకటన తెలిపారు. దేవేందర్‌నగర్, బతుకమ్మబండ, వీనస్‌రాక్‌ఎన్‌క్లేవ్, ఓక్షిత ఎన్‌క్లేవ్, ఆర్‌వీఎన్‌ఆర్‌నగర్, నర్సింహబస్తీ, కైసర్‌నగర్ సాబేర్‌నగర్, ఏఈహెచ్‌ఎస్ కాలనీ, లాల్‌సాబ్‌గూడ, 11 కేవీకైలాస్ హిల్స్ ఫీడర్లల్లో ఉదయం 12 నుంచి 12.30 గంటల వరకు, మహదేవపురం, బాలయ్యబస్తీ, 11కేవీ ఫీడర్‌ల్లో మహదేవపురం మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు, ద్వారకానగర్, ఎండమూరిఎన్‌క్లేవ్, గాజులరామారం విలేజ్, శ్రీరామ్ నగర్‌ల్లో విద్యుత్ ఉండదన్నారు.

ఆల్విన్‌కాలనీలో జడ్సీ పర్యటన

హైదర్‌నగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీలో జరుగుతున్న యాంటీ లార్వా ఆపరేషన్ పని తీరును శుక్రవారం జడ్సీ అపూర్వ్ చౌహాన్ శుక్రవారం తనిఖీ చేశారు. వర్షాకాలంలో దోమలు వృద్ధి చెందకుండా తీసుకుంటున్న జాగ్రత్తల గురించి డీసీ కృష్ణయ్య, ఎస్‌డబ్ల్యూఎం శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. ప్రతీ శుక్రవారం డ్రై డే.. ఫ్రైడే నిర్వహించాలని, దోమలు వృద్ధి చెందకుండా ప్రజలకు అవగాహ న కల్పించాలని తెలిపారు. దోమలతో వల్ల వచ్చే వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. కాలనీల్లో నీటి నిల్వలు లేకుండా జీహెచ్‌ఎంసీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.


యాంటీలార్వా ఆపరేషన్ తీరును పరిశీలిస్తున్న జడ్సీ అపూర్వ్‌చౌహాన్

అక్రమ నిర్మాణాలను మొదట్లోనే నియంత్రించాలి

గచ్చిబౌలి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): అక్రమ నిర్మాణాలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి నియంత్రించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తన చాంబర్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దని, కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమ నిర్మాణాలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి నేలమట్టం చేయాలని ఆదేశించా రు. వీటిపై చర్యల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. టీఎస్ బీపాస్ ద్వారా అనుమతులు జారీని ప్రభుత్వం సులువు చేసినందుకు నిర్మాణదారులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని, అందుకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నోటీసులు ఇచ్చి నేలమట్టం చేయాలని తెలిపారు. నిర్మాణాలకు సంబంధించి కోర్టు కేసులు ఉంటే కౌంటర్‌లు సకాలంలో ఫైల్ చేయాలని, కోర్టు కేసుల్లో ఉన్న స్థలాల్లో ఎట్టి పరిస్థితుల్లో నిర్మాణాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీపీ శ్యామ్‌కుమార్, డీసీలు, ఏసీపీలు, టీపీఎస్‌లు, న్యాక్ ఇంజనీర్లు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న జడ్సీ ఉపేందర్‌రెడ్డి

వెలువడుతున్న విషవాయువులు

- కెమికల్ డంపింగ్ కేంద్రంగా హెచ్‌ఎంటీ ప్రాంతం
- వ్యర్థాలను కాలుస్తుండడంతో వెలువడుతున్న దట్టమైన పొగ
- అనారోగ్యానికి గురవుతున్న స్థానికులు


హెచ్‌ఎంటీ మైదానంలో డంప్ చేసిన కెమికల్ వ్యర్థాలు

జీడిమెట్ల, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): హెచ్‌ఎంటీ మైదానం కెమికల్ వ్యర్థాల డంపింగ్‌కు కేంద్రంగా మారింది. కొందరు ధనార్జన కోసం నగర శివార్లలోని పారిశ్రామికవాడల నుంచి కెమికల్ వ్యర్థాలను తీసుకొచ్చి డంప్ చేసి రాత్రి సమయంలో కాలుస్తున్నారు. దీంతో జగద్గిరిగుట్ట, రొడామిస్త్రీనగర్, శ్రీరాంనగర్, ఎన్‌ఎల్‌బీనగర్ ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. కొందరు గాజులరామారం సర్కిల్ సిబ్బంది కూడా సహకరిస్తున్నారు. ప్రమాదకరమైన కెమికల్ వ్యర్థాలను దుండిగల్‌లోని రాంకీ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌కు తరలించాల్సి ఉండగా, కొందరు అడ్డదారుల్లో హెచ్‌ఎంటీ మైదానంలో డంప్ చేస్తున్నారు. రాంకీ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ సమీపంలో కూడా రోడ్డుపైనే చెత్తాచెదారాలు వేస్తుండడంతో పైప్‌లైన్ రోడ్డులో ప్రయాణిస్తున్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా జీహెచ్‌ఎంసీ చెత్త తరలించే వారు రోడ్డుపక్కనే చెత్తను పారబోస్తున్నారు. దీనికి కారణం రాంకీ వారేనని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా జీహెచ్‌ఎంసీ ఉపకమిషనర్ రాంకీ వారికి దాదాపు లక్ష రూపాయాల వరకు జరిమానా విధించినా వారిలో మార్పురావడం లేదంటున్నారు. ఈ నేపథ్యంలో శ్రీరాంనగర్ ప్రాంతలో కెమికల్ డంప్‌ను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ పరిశీలించారు.

ఖాళీ ప్రదేశంలో కెమికల్ వ్యర్థాలను వేయొద్దు


హెచ్‌ఎంటీ మైదానంలో పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

గాజులరామారం, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): కెమికల్ కంపెనీల నుంచి వెలువడే వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లను ఖాళీ ప్రదేశంలో వేసి కాల్చడంవల్ల దట్టమైన పొగ వ్యాపించి, వాయు కాలుష్యం అవుతోందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన గాజులరామారం డివిజన్‌లోని శ్రీరామ్‌నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్, హెచ్‌ఎంటీ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ కలుషితమైన గాలిని పీల్చి రోగాల బారిన పడుతున్నామని కెమికల్ కంపెనీల నుంచి వెలువడే వ్యర్థాలను పోచమ్మ గుడి పక్కనవేసి తగులబెడుతున్నారని స్థానికులు ఆయనకు తెలియజేశారు. శ్రీశైలంగౌడ్ అధికారులతో మాట్లాడి పోచమ్మగుడికి వెళ్లే మార్గాన్ని మూసి వేయాలని, వ్యర్థాలను ఖాళీ ప్రదేశంలో వెయ్యకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నవయుగ అసోసియేషన్ సభ్యులు జహంగీర్, హుస్సేన్, రామ్, రాజు, నాయకులు బుచ్చిరెడ్డి, పద్మ, మధు, అశోక్, యాదమ్మ, సావిత్రి, లక్ష్మి పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ

బాలానగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ ఇందిరానగర్ బస్తీలో నల్లపోచమ్మ ఆలయం పునర్నిర్మాణం చేయడం శుభసూచకమని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. శుక్రవారం బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుగౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆలయ పునర్నిర్మాణం పనులకు ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. తనచేతుల మీదుగా నల్లపోచమ్మతల్లి ఆలయ పునర్నిర్మాణం పనులను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఎలాంటి అడ్డంకులు లేకుండా ఆలయ నిర్మాణం పూర్తి కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య, ప్రకాష్‌ముదిరాజ్, శివచౌదరి, రమణ, కనకయ్య, జ్యోతి, ఇందిరానగర్ బస్తీవాసులు పాల్గొన్నారు.


ఆలయపునర్నిర్మాణం పనులకు భూమిపూజ చేస్తున్న రమేష్